

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం

13 మే 2025 పేజీలు : 08










## లక్ష్మీ నరసింహస్వామి ఆశీసులతో రాష్ట్రాభివృద్ధి

- పెంచలకోన నృసింహస్వామిని దర్శించుకున్న ఎంపీ
- స్వాగతం పలికిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆలయ అధికారులు
- స్వామి ఆశీసులు సీఎంపై మెండుగా ఉండాలని ఆకాంక్ష

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఆశీసులు ప్రజలందరిపై ఉండాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆకాంక్షించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో సోమవారం ఉదయం నరసింహస్వామిని, ఆదిలక్ష్మీ దేవి అమ్మవారిని దర్శించుకున్న ఆయన బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై హర్షం వ్యక్తం చేశారు. ముందుగా స్వామివారి ఆలయానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డికి వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆలయ ఈవో, అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న

-మిగతా 2లో

### ఐకమత్యంగా ఉండండి

## గ్రామాభివృద్ధికి పాటుపడండి

- పున్నూరులో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శ్రీకారం
- అనుమతి లేకుండా గ్రావెల్ దందా చేస్తే ఉపేక్షించేది లేదు
- ఉచిత ఇసుక తోలేందుకు ఉదయం 6 నుంచి రాత్రి 6 గంటల వరకే..
- అక్రమార్కులను ప్రోత్సహించను, అవినీతి రహిత కోవూరు సాధనే నా లక్ష్యం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**ఇందుకూరు పేట, మేజర్‌న్యూస్ :**

కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఇందుకూరుపేట మండలం పున్నూరు గ్రామంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. పున్నూరు గ్రామ అభివృద్ధి కోసం చేయాల్సిన పనుల గురించి ఆమె స్థానిక నాయకులతో చర్చించారు. పున్నూరు

-మిగతా 2లో

### ప్రజలు సంతృప్తి చెందేలా

## అర్జీలను పరిష్కరించాలి



- గడువులోగా సమస్యలను పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీపీవో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సీఈవో విద్యారమ, డ్వామా పీడీ గంగాభవాని ప్రజల

-మిగతా 2లో

## చర్చలకు పిలవండి.. మాట్లాడుకుందాం

### కాంట్రాక్ట్ కార్మికులు




**ముత్తుకూరు, మే 12 మేజర్‌న్యూస్ :**

ఏపీ జెన్కో థర్మల్ కేంద్రంలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఇప్పటికైనా చర్చలకు పిలవండి.. మాట్లాడుకుందామంటూ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం థర్మల్ కేంద్రం వద్ద కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. తమ డిమాండ్లు వెంటనే పరిష్కారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత కొద్ది రోజులుగా న్యాయపరమైన సమస్యలపై ఆందోళన చేస్తుంటే.. ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఎటువంటి సంబంధం లేని థర్డ్ పార్టీ విధానాన్ని తీసుకొచ్చి కార్మికుల కడుపు కొడతారా.. అంటూ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రశ్నించింది. 3 విభాగాల్లో పని చేస్తున్న కార్మికులను జెన్కో యాజమాన్యం వెంటనే మ్యాన్ పవర్ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేసింది. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

### ఫిర్యాదులను త్వరగా

## పరిష్కరించాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించినట్లు అడిషనల్ ఎస్పీ సౌజన్య తెలిపారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో స్వీకరించి ఫిర్యాది దారులతో మాట్లాడి వారి సమస్యలను

-మిగతా 2లో

# అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు పంపిణీ
- కొత్త రేషన్ కార్డులు నమోదు చేసుకోండి
- పైడేరు కెనాల్‌పై బ్రిడ్జ్ నిర్మాణానికి కృషి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు మారుమూల గ్రామాలకు చేరవేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాపత్రయ పడుతుంటారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వ్యాఖ్యానించారు. బుచ్చిరెడ్డిపాళెం మండలం రెడ్డిపాళెం గ్రామంలో 10 లక్షల 60 వేలు వెచ్చించి వేసిన 2 సీసీ రోడ్లను ఆమె ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై పవర్ స్ప్రేయర్స్ తదితర వ్యవసాయ ఉపకరణాలను ఆమె అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం పెన్షన్ తీసుకుంటూ భర్త చనిపోయినట్లయితే ఆ భర్త పెన్షన్ వెంటనే భార్యకు వితంతు పింఛను 'స్పౌజ్' ఆప్షన్ అయ్యిందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డులు లేని వారు రేషన్ కార్డుల కోసం సమీప సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, డ్రైన్లు లాంటి అభివృద్ధి పనులు జరిగాయంటే 2014 - 19 మధ్య టిడిపి పాలనలో జరిగినవే తప్ప గత ఐదేళ్లల్లో ఏ ఊర్లో కూడా తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదన్నారు. స్థానిక సమస్యలపై ఆమె వినతి పత్రాలు స్వీకరిస్తూ రెడ్డిపాళెంలో గ్రామంలో తాగునీటి పైప్ లైన్ తరచూ లీకులు కావడం, ప్రెషర్ ఎక్కువైనప్పుడు పైపులు పగిలి పోయి నీటి సరఫరాకు అంతరాయం కలిగే సమస్యను గ్రామీణ తాగునీటి సరఫరా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ రీ సర్వేలో జరిగిన అవకతవకలను రెవెన్యూ ఉన్నతాధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తానన్నారు. రెడ్డిపాళెం సమీపంలో శిథిలావస్థకు చేరిన పైడేరు కెనాల్‌పై గల బ్రిడ్జ్ పునర్నిర్మాణానికి ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీహరి, ఏఓ సురేంద్ర రెడ్డి, బుచ్చి టిడిపి రూరల్ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, పెంచల్ రెడ్డి, వెంకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యంగా ఉండండి.. గ్రామాభివృద్ధికి పాటుపడండి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామంలో నిరుపయోగంగా ఉన్న దొరువును స్థానిక అవసరాల కోసం వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా అభివృద్ధి చేసి గ్రామ పంచాయతీకి స్వాధీనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. పున్నూరు - లేబూరు గ్రామస్థుల అభ్యర్ధన మేరకు అధ్వానంగా ఉన్న లింకు రోడ్డును అత్యవసర అవసరాల కోసం దాదాపు 5 లక్షలు వెచ్చించి వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా తాత్కాలికంగా నిర్మించామన్నారు. ఎంపీ లాడ్స్ ద్వారా కానీ లేదా పంచాయతీ రాజ్ నిధులు ద్వారా కానీ త్వరలోనే లేబూరు పున్నూరు రోడ్డును పూర్తి స్థాయిలో వేయడమే కాకుండా కల్వర్టు నిర్మాణం కూడా చేపట్టి వాహన రాకపోకలకు ఆటంకం లేకుండా చేస్తానన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా పున్నూరు - మూలపాడు వాసులు స్మశానం కోసం కొన్న భూమిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ నిధుల మంజూరు చేయిస్తానన్నారు. పున్నూరు, ఉపాధి



హామీ పథకం భాగంగా ఆమె టెంకాయ మొక్కలను నాటి టెంకాయ చెట్లు పెంచే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. మూలపాడు, అంకమ్మ సత్రం, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో మీ 700 కొబ్బరి చెట్లు పెంచే కార్యక్రమాన్ని చేపడతామని 4 సంవత్సరాల తరువాత కొబ్బరి చెట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ అవసరాల కోసం వినియోగించుకునే వెసలుబాటు కల్పిస్తామన్నారు. గ్రామ నాయకులు స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకుంటేనే రాజకీయంగా మనుగడ సాధించగలరని సూచించారు. విభేదాలను పక్కన పెట్టి గ్రామాభివృద్ధికి పాటు పడవలసిందిగా ఆమె స్థానిక నాయకులకు హితోపదేశం చేశారు. అనుమతి లేకుండా గ్రావెల్ తవ్వకాలు చేస్తే సహించేది లేదన్నారు. ఇసుక, గ్రావెల్ ఏవైనా సరే అధికారుల అనుమతితో పగలు మాత్రమే తోలుకోవాలని ఆమె సూచించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదన్నారు. తన ఎన్నికల నినాదమైన అవినీతి రహిత కోవూరుకు తూట్లు పొడిచి తనకు చెడ్డ పేరు తేవద్దని నాయకులను కోరారు. కార్యక్రకమంలో ఇందుకూరుపేట మండల టీడీపీ అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, జిల్లా టీడీపీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ చెంచుకిషోర్ యాదవ్, సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, స్థానిక నాయకులు చంద్రమోహన్ రెడ్డి, చిట్టిబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 79 ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. నెల్లూరు టౌన్ పరిధికి చెందిన వ్యక్తికి, ఫేస్ బుక్‌లో లిఖితశ్రీ అనే మహిళ పరిచయమై ఫోరెక్స్ ట్రేడింగ్ కంపెనీలో డబ్బులు పెడితే అధిక డబ్బు సంపాదించవచ్చని నమ్మించి, 10.30 లక్షలు నగదు పెట్టుబడి పెట్టించారని తన నగదు విత్ డ్రా చేసుకోవాలని ప్రయత్నించానని, టాక్స్ పే చేస్తే మొత్తం డబ్బులు పొందొచ్చని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మోసపోయానని విచారించి న్యాయం చేయాలని కోరారు. సంగం పరిధికి చెందిన వ్యక్తిని, బుచ్చి పరిధికి చెందిన మహమ్మద్ రఫీ, అతని కుటుంబ సభ్యులు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి పలు దఫాలుగా 6 లక్షల వరకు నగదు తీసుకొని, ఉద్యోగం ఇప్పించకుండా, నగదు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని విచారించి న్యాయం చేయాలని కోరారు. ఆత్మకూరు పరిధికి చెందిన మహిళ యొక్క భర్త మరణించినట్లు, తన భర్త అన్న కుమారుడు రఫీ తను ఉన్న ఇల్లును రఫీకి ఇవ్వాలని, ఖాళీ చేసి వెళ్ళిపోవాలని లేకపోతే చంపుతానని బెదిరిస్తున్నారని విచారించి న్యాయం చేయాలని కోరారు. నెల్లూరు రూరల్ పరిధికి చెందిన మహిళను తన భర్త అత్తమామలు, కుటుంబ తగాదాలు వేస్తూ తరచూ అనుమానిస్తూ, తనని, తన పిల్లల గురించి పట్టించుకోకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని అదేవిధంగా కోవూరు పరిధికి చెందిన మహిళను భర్త, అత్తమామలు వేధింపులకు గురి చేస్తున్నారని ,కౌన్సిలింగ్




నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు. వెంకటాచలం పరిధికి చెందిన మహిళను అనికేపల్లి గ్రామానికి చెందిన బొచ్చు బాబ్జి అను వ్యక్తి తనని చెడు ఉద్దేశంతో వేధిస్తున్నాడని, ఇబ్బందులకు గురి చేస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు. బుచ్చి పరిధికి చెందిన మహిళను తన మనవడు రమేష్ తన ఆస్తిని తీసుకొని తన మంచి చెడులు చూసుకోకుండా ఇబ్బంది పెడుతున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు. నెల్లూరు రూరల్ పరిధికి చెందిన మహిళను తన మేనమామ కాయల శివకుమార్ ఆస్తి విషయం మనసులో పెట్టుకొని తన పట్ల అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించి అవమానపరిచారని విచారించి న్యాయం చేయాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ డీఎస్పీ చెంచు రామారావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌బి -2 సీఐ శ్రీనివాసరెడ్డి కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. అర్జీదారులకు మంచినీరు, భోజన వసతి ఏర్పాట్లపై విశేష స్పందన ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు వస్తున్న అర్జీదారులకు మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించడం పట్ల విశేష స్పందన లభిస్తోంది. ఎండ తీవ్రత దృష్ట్యా సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన అర్జీదారులకు మంచినీరు, భోజన సదుపాయాలు ఊరటనిచ్చాయి. దీంతో అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ వేమిరెడ్డి దంపతులను కలిసిన మెట్టుకూరు ధనుంజయ రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులను డీసీసీబీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం నెల్లూరులోని వీపీఆర్ నివాసానికి వచ్చిన ధనంజయ రెడ్డి ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి దంపతులను శాలువాతో సత్కరించారు. డీసీసీబీ పదవి రావడంపై వేమిరెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు.. ధనుంజయరెడ్డికు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీతో భేటీ అయ్యి వివిధ అంశాలపై చర్చించారు.

# లక్ష్మీ నరసింహస్వామి ఆశీసులతో రాష్ట్రాభివృద్ధి



(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ వేమిరెడ్డి.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిలక్ష్మీదేవి అమ్మవారిని, ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పెంచలకోన లక్ష్మీ నరసింహస్వామిని చూస్తే చాలు మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. ప్రకృతి రమణీయతల మధ్య విరాజిల్లుతున్న స్వామివారి ఆశీసులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మెండుగా ఉండాలని, ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. స్వామివారిని దర్శించుకున్నవారిలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కాటంరెడ్డి రవీంద్రరెడ్డి ఉన్నారు.

# నేత్రదానం, అవయవదానం పై అవగాహనా కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** మనదేశంలోని అంధులలో దాదాపు 20 శాతం మంది కార్నియా లోపం గల అంధులు ఉన్నారని, చనిపోయిన వారి కార్నియా సేకరించి వారికి చూపు కల్పించవచ్చని కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యురాలు, అభయం సేవా సంస్థ నిర్వాహకురాలు ఇలింద్ర శ్రీవాణి ఆధ్వర్యంలో, శ్రీ సత్యసాయి భజన మందిరంలో ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాల సందర్భంగా నేత్ర, అవయవ దానాలపై అవగాహనా కార్యక్రమం జరిగింది. 70 మంది కార్నియా అంధులకు ఒక్కరు మాత్రమే నేత్రదానం చేస్తున్నారని, 140 కోట్ల మందిలో ఒక శాతం నేత్రదానం చేసినా కార్నియా అంధులు ఉండరని అయన పేర్కొన్నారు. బ్రెయిన్ డెడ్ అయినప్పుడు, అవయవ దానం, బ్రతికి ఉన్నప్పుడే కాలేయదానం, చనిపోయిన తరువాత భౌతికకాయాన్ని మెడికల్ కాలేజీలకు దానం చేయవచ్చని వివరించారు. ఇలింద్ర శ్రీవాణి మాట్లాడుతూ.. నేత్రదానాన్ని అందరూ ప్రోత్సాహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 15మంది చనిపోయిన తరువాత నేత్ర దానం చేయించిన కుటుంబసభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కొత్తూరు సత్యం, అభయం సేవాసంస్థ నిర్వాహకులు ఇలింద్ర వెంకటేశ్వర్లు, నూనె రామమోహన్, రెడ్ క్రాస్ ప్రతినిధులు డి.రవిప్రకాష్, కె.హరినారప రెడ్డి, ఆరికట్ల మధుసూదన్ రావు, ఓరుగంటి వెంకటేశ్వర్లు, జనిగర్ల మనోహర్, మోడరన్ ఐ బ్యాంకు ప్రతినిధి జి.సురేష్, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు యస్ స్వర్ణలత, గ్రీన్ హాండ్స్ సంస్థ ప్రతినిధులు గాయత్రి, కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత మానవ హక్కుల పరిషత్ మండల ప్రెసిడెంట్‌గా కాకులూరి



## తహసిల్దార్ స్వప్న చేతుల మీదగా నియామక పత్రం అందుకున్న వైనం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అఖిల భారత మానవ హక్కుల పరిషత్ ముత్తుకూరు మండలం ప్రెసిడెంట్‌గా బ్రహ్మదేవి గ్రామపంచాయతీ కోమటిగుంట గ్రామానికి చెందిన కాకులూరి చిన్న కొండయ్య నియామకం కావడం జరిగింది. కీలకమైన ఈ పదవిని రాష్ట్ర నాయకత్వం అప్పగించింది. సోమవారం అఖిల భారత మానవ హక్కుల పరిషత్ ప్రెసిడెంట్ శ్యామలమ్మ, మహిళ విభాగం ప్రెసిడెంట్ నిహారిక, జిల్లా ప్రెసిడెంట్ బాలు ప్రసాద్, తోటపల్లి గూడూరు మండలం ప్రెసిడెంట్ భువనేశ్వరి సోమవారం ముత్తుకూరు మండల కేంద్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మండల ప్రెసిడెంట్‌గా నియామకం అయిన కాకులూరిని ప్రభుత్వ శాఖల అధికారులకు పరిచయం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. మండల తాసిల్దార్ స్వప్నను కలిసి వివరాలు వివరించారు. ఈ సందర్భంగా తాసిల్దారు అఖిల భారత మానవ హక్కుల పరిషత్ మండల ప్రెసిడెంట్ చిన్న కొండయ్యను అభినందించినారు. ప్రజాస్వామ్యంలో సమస్యల పట్ల స్పందించాలని తాసిల్దారు సూచించారు. రాష్ట్ర ప్రెసిడెంట్ శ్యామలమ్మ విజ్ఞప్తి మేరకు నియామకం పత్రాన్ని తాసిల్దారు కాకులూరికి అందజేశారు. ఇదిలా ఉండగా తాసిల్దార్‌కు సన్మానం చేశారు. ప్రజల సమస్యల పట్ల అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని సమస్యలు మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చూపెడతామని తహసిల్దారు చెప్పడం జరిగింది. అఖిలభారతమానవ హక్కుల పరిషత్ మండల ప్రెసిడెంట్ బాధ్యతలను సమర్ధవంతంగా నీతి నిజాయితీగా నిర్వర్తించాలని తాసిల్దారు సూచించారు. అదేవిధంగా ఎంపీడీవో నాగమణినికలిశారు. మండల ప్రెసిడెంట్ సమస్యను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తామని ఎంపీడీవో చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల రంగానికి మొదటి ప్రాధాన్యత నివ్వండి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నిధులు కేటాయించి ఇరిగేషన్ వ్యవస్థను ఆధునికరించాలని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ నెల్లూరు జల వనరుల శాఖ సెంట్రల్ డివిజన్ డిఈ అనిల్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లాలో మొదటి పంటకు నీరందించేందుకు 50 కోట్లు ఓ అండ్ ఎం పనులకు 5 కోట్లు. సంఘం నెల్లూరు బ్యారేజీలకు 45 కోట్లు ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సి ఉంది. కేంద్ర నిధులు.. డ్రిఫ్ట్ మెయింటెనెన్స్ ఫండ్ 12 కోట్లు. జిల్లాలో చేసిన పనులకు నిధులు చెల్లించాల్సి ఉంది. సోమశిలలో దెబ్బ తిన్న ఆఫ్రాన్ పనులకు 13 కోట్లు. సోమశిల హై లెవెల్ కెనాల్ పనులకు 195 కోట్లు. ఎస్ఎస్ కెనాల్కు 30 కోట్లు బకాయిల చెల్లింపులు పెండింగ్లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫండ్ క్రింద 284 కోట్ల రూపాయలు కేటాయించింది. అందులో ఒక్క రూపాయి కూడా ఇరిగేషన్ కోసం ఉపయోగించలేదు. అలాగే కేంద్రం విడుదల చేసిన డ్రోఫ్ట్ మానిటరింగ్ ఫండ్ ద్వారా చేసిన పనులు 12 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. ప్రమాద స్థితిలో ఉన్న శ్రీశైలం జలాశయానికి 2009 సంవత్సరం నుండి నిధులు కోసం ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గత 15 సంవత్సరాలుగా శ్రీశైలం ఫ్లంజ్ పూల్ పూడిక పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా బిందు సేద్యం చేసే పనిలో కూడా నెల్లూరు జిల్లాకు కోటి 50లక్షలు ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం శ్రీశైలం జలాశయం కోసం డివిడెంట్ రీఇన్వెస్టర్ ప్రాజెక్టు క్రింద పోయింది 1072 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు జల వనరుల వరకు నిధులు విడుదల చేయకపోయినా కేంద్రం ఇచ్చిన నిధులను గత10 సంవత్సరాలుగా పక్కదారిపట్టించాయి. జనజీవన వ్యవస్థకు. వ్యవసాయ రంగానికి. పారిశ్రామిక రంగానికి గుండెకాయ లాంటి ఇరిగేషన్‌ను విస్మరించడం ప్రమాదకరం. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల కంటే జల వనరుల రంగానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఉన్న ప్రాజెక్టులను సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొట్లూరు అయినకోట కావటి శిరీష, ప్రభాకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రవదన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** బీజేపీ నాయకులు వాకాటి నారాయణరెడ్డి చిన్నమ్మ వాకాటి చంద్రవదన మృతి చెందారు విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సోమవారం సూళ్లూరుపేట నియోజకవర్గం చేని గుంటలో వారి స్వగృహానికి వెళ్లి ఆమె భౌతిక కాయాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి జీఎంకే ట్రస్ట్ అధినేత ఆర్థికసాయం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాలెం గ్రామానికి చెందిన జి.ఎంకే ట్రస్ట్ అధినేత, మండల ఉపాధ్యక్షులు గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి వరికుంటపాడు మండలం ఎర్రంరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కోదండరామస్వామి ఆలయ నిర్మాణానికి తనవంతుగా రూ.1,10,116 రూపాయలను సోమవారం తన ప్రతినిధి ద్వారా అందించారు. ఆ నగదును ఎర్రం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన సోమిశెట్టి గోపికి అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి బి వెంకటేశ్వర్లు, స్థానికులు సిహెచ్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల పట్టాల అక్రమాలపై విచారణ జరపండి

- సీవీఆర్ రామలింగాపురం గ్రామస్తులు డిమాండ్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సీవీఆర్ రామలింగాపురం లే అవుట్ నందు నెలకొన్న ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్రమైన విచారణ జరిపి వాస్తవాలు బయటకు తీయాలని గ్రామస్తులు రెవెన్యూ శాఖకు సోమవారం వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బయట ప్రాంతాలకు చెందిన కొంతమంది అక్రమ మార్గంలో ఇళ్ల స్థలాలు పొందాలని తాసిల్దార్ స్వప్నకు గ్రామస్తులు తెలియజేశారు. ఇప్పటికే అక్రమంగా పొందిన ఇళ్ల స్థలాలు అమ్మకాలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. వెంటనే తాసిల్దారు ఈ ఫిర్యాదు పై స్పందించారు. అక్కడే ఉన్న గ్రామ రెవెన్యూ అధికారి స్పందనతో మాట్లాడారు. ఈ సమస్య పట్ల సమగ్రమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

## మండలానికి చేరిన పాఠ్యపుస్తకాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** 2025-2026 విద్యా సంవత్సరానికి సంబందించి మండలానికి సెమిస్టార్-1 పాఠ్య పుస్తకాలు చేరినట్లు ఎంఈఓ-2 తోట శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1వతరగతి నుండి 10వ తరగతి వరకు మొదటి విడతగా 14500 పాఠ్యపుస్తకాలు వచ్చాయన్నారు. వాటిని స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల్లోని ప్రత్యేక గదిలో భద్రపరచా మన్నారు. వాటిని తరగతులవారగా సరిచూసుకొని పాఠశాలలు తెరిచేనాటికి ఆయా పాఠశాలలకు హెచ్ఎంల ద్వారా చేర్చుతామన్నారు. త్వరలో సెమిస్టార్-2 పాఠ్యపుస్తకాలు వస్తాయన్నారు.

# మంత్రుల రాకను జయప్రదం చేయండి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలోని నల్లగుండ్ల గ్రామంలోని నీలగిరి పర్వతంపై వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల తొమ్మిది నుండి 17వ తేదీ వరకు నిర్వహింపబడుతున్నాయని మాజీ ఎఫ్సీఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబులరెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక వి ఆర్ ఫంక్షన్ ప్లాజాలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిబ్రహ్మోత్సవాల సంద ర్భంగా ఈనెల 14వ తేదీన రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కోవూరు, కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, (కావ్య



కృష్ణారెడ్డి)లు బ్రహ్మోత్సవ కార్యక్రమాలు హాజరవుతారని ఆయన తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంల తెలుగుదేశం మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి తెలుగుదేశం మండల మాజీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి ఆనంగి రమణయ్య జూపల్లి రాజారావు, కొండస్వామి పాములపాటి మాల్యాద్రి గువ్వల కృష్ణారెడ్డి, జి.సుదర్శన్ రెడ్డి, ఎమ్మెస్ నాయుడు, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, గంగపట్ల హజరత్, అంకెనపల్లి పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# సీతారాముల కళ్యాణం చూతము రారండి



**వింజమూరు / కలిగిరి, మేజర్‌న్యూస్ :** సీతా రాముల కల్యాణాన్ని చూసిన నిర్వహించిన పుణ్యం కలుగుతుందని శాస్త్ర వచనం అందుకే సీతారాముల కల్యాణాన్ని జరిపించి భక్తులు ఆనం దాన్ని పొందుతున్నారు. కలిగిరి మండలం బట్టు వారిపాలెం గ్రామంలో సోమవారం కోదండ రాముని బ్రహ్మోత్సవాల్లో భాగంగా కళ్యాణం నిర్వహించారు. మాలపాటి పెద్ద సుబ్బారెడ్డి దంప తులు ఉభయకర్తలుగా కార్యక్రమాన్ని జరిపిం చారు. అర్చకులు పసుపులేటి శివశంకర శర్మ బృందం ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ ఘట్టా న్ని కనుల విందుగా జరిపించారు. ముందుగా సీతారాముల యొక్క జన్మ విశేషాలను వారి గొప్ప తనాన్ని భక్తులకు వివరించారు. తదుపరి కళ్యాణ కార్యక్రమాన్ని జరిపించారు. ముందుగా స్వామి వారికి అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకములు జరిపించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని అమ్మవారిని నూతన వధూవరు లుగా సర్వాంగ సుందరంగా అలంకరించి పెళ్లి పీటలపై అధిష్టింపచేశారు. వివాహ వేడుకల్లో ముఖ్యమైనటువంటిది జీలకర్ర బెల్లము కలిపి వధూవరుల శిరస్సులపై ఉంచారు. ఇదే వివాహ తంతుకు ప్రసిద్ధమైనది. తదుపరి మంగళ సూత్రాన్ని భక్తులకు చూపించి అమ్మవారి మెడలో అలంకరింపజేశారు. అనంతరం ముత్యాల తలం బ్రాలను ఒకరిపై ఒకరికి పోశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణ తంతును కనులారా దర్శించారు చివరగా స్వామి వారి వివాహ వేడుకల్లో భాగంగా చదివింపుల కార్యక్రమాన్ని జరిపారు. భక్తులు తమకు తోచిన విధంగా స్వామివారికి నగదును సమర్పించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు.

# బిస్కెట్ల కంపెనీ పేరుతో రూ.30లక్షల మోసం చేశారు

### పందింటి సుబ్బయ్య మాదిగ

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని కల్లూరు పల్లికి వెళ్లే దారిలో వైఎస్ఎన్ బిస్కెట్స్ కంపెనీకి చెందిన ఖాదర్ బాషా దళితులను నమ్మించి 30లక్షల వరకు మోసం చేశాడని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య మాదిగ పేర్కొన్నారు. నెల్లూరు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ.. దళిత నాయకుడైన ఎల్లసిరి దేవాతోపాటు ఆయన అన్న కుమారుడు దగ్గర బిస్కెట్లు, వేరుశనగ ముద్దలు తయారుచేసే పేరుతో రూ.20లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టించార న్నారు. ఆ నగదును సొంత అవసరాలకు వాడుకున్నారని ఆరోపించారు. ఖాధర్ భాష పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర దళిత సేన జనరల్ సెక్రటరీ ఎల్లసిరి దేవా మాట్లాడుతూ ఖాదర్ బాషా, మజీదా బిస్కెట్ల ఫ్యాక్టరీకి సంబంధించి బిస్కెట్లు నాలుగు రాష్ట్రాలకు



సరఫరా అవుతుంటాయని తాము నమ్మి పెట్టుబడి పెడితే కనీసం ఆ నగదు ఇవ్వలేదన్నారు. దీనిపై జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు, డానియల్, రియాజ్, సల్మాన్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు, వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక మున్సిపల్ దగ్గర ఉన్న స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో జరుగుచున్న సేవా కార్యక్రమాలను ఇంకా విస్తరించేందుకు నలుమూలల సమస్త చేస్తున్న సేవను ఉపయోగపడే విధంగా ఉండాలని తెలియజేస్తూ సోమవారం కొరీడ్ సంస్థలో పని చేస్తున్న రూరల్




ప్రాంతాలకు సంబంధించిన ఉపాధ్యాయులు, వాలంటీర్లు గ్రామాల్లో నిరక్షరాస్యులకు విద్యపై అవగాహన కల్పిస్తూ సమాజంలో గౌరవమైన జీవితాన్ని ఎలా జీవించాలి అధికారులతో ఎలా మాట్లాడాలని, చదువుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యా బోధన సులభమైన పద్ధతులు త్వరగా అవగాహన పెంచేందుకు ఈ తరగతులు నిర్వహిస్తున్నారని, సంస్థ వ్యవస్థాపకులు రావేల జైపాల్ ఆధ్వర్యంలో అనేక విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పేదలకు ఈ సమస్త అన్ని విధాలుగా ఆర్థికంగా ఉపయోగపడుతుందని ఎవరైనా పేద ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉంటే ఈ జరుగుచున్న అవగాహన కార్యక్రమానికి హాజరై విద్యను అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరీ డ్ సూపర్వైజర్ దంతం సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్ఐవి అవగాహనా కళాజాత ప్రదర్శన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టీబీ ఆఫీసర్ డాక్టర్ ఖాదర్ వలీ నేతృ త్వంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి సుజాత చేతులమీదుగా కళా జాత కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కళాజాత బృందాలు జిల్లాలో పది రోజులపాటు మారుమూల గ్రామాలు హెచ్ఐవి తీవ్రత ఉన్న ప్రాంతాలలో అవగాహనా కార్యక్రమాలు ప్రదర్శించడం జరుగు తుంది. ఈ కళాజాత కార్యక్రమాలు వలన మరింతమందికి హెచ్ఐవి గురించి, పరీక్షల గురించి తెలియజేయడం, హెచ్ఐవితో బాధపడుతున్న వారికీ అందిస్తున్న సేవలు, వారి యొక్క హక్కులు తెలియ జేయడం, కొత్తగా ఏ ఒక్కరు బారిన పడకుండా చేయడం ప్రధాన ఉద్దేశ్యం.

# 15న ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ దరఖాస్తుల పరిశీలన

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** అనుముసముద్రంపేట మండలంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ ఋణాలకు కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 15వ తేదీన గురువారం ఉదయం:10:30 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో బ్యాంకు మేనేజర్ల సమక్షంలో దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని ఎంపీడీవో ప్రసాద్



తెలిపారు. సబ్సిడీ ఋణాల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో బ్యాంకు మేనేజర్ల సమక్షంలో గురువారం జరుగు దరఖాస్తుల పరిశీలనకు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.


# క్షయ నివారణ కార్యక్రమంపై సమీక్షా



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా క్షయ నివారణ విభాగానికి సంబంధించి నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్ వల్లి ఆధ్వర్యంలో పిఎండిటి, ఎండిఆర్ టిబి 2024 వ్యాలిడేషన కార్యక్రమం సోమవారం బివి నగర్ లోని డామేన్ ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్‌లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రం నుంచి నోడల్ ఆఫీసర్ డాక్టర్ తహసీనా, డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ భవాని మేడం పాల్గొని 2024లో రిజిస్టర్ అయిన ముదిరిపోయిన టిబి రోగుల వివరాలు నిక్షేకి సంబంధించిన రిజిస్టర్‌లను క్షేత్రస్థాయి నుండి వెరిఫై చేయడం జరిగింది. ఈ వెరిఫికేషన్‌లో ప్రతి ఒక్క టిబి సూపర్వైజర్ పాల్గొని వారి టిబి యూనిట్ వివరాలను క్షేత్రస్థాయిలో సంబంధించిన వివరాలన్నింటినీ కూడా సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా టిబి నివారణ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# గ్రీవెన్సను సద్వినియోగం చేసుకోవాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్



సుభద్ర పేర్కొన్నారు. ఆమె తన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఈకార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలన్నారు. గ్రీవెన్స్లో వచ్చే అర్జీలను ఆయాశాఖల అధికారులు సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీలో గుంపులుగా సంచరిస్తున్న పందులు

**ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని పంచాయితీ అధికారులు**



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని సైదాపురం పంచాయతీ పరిధిలో పలుచోట్ల పందులు వందలాది గుంపులుగా సంచరిస్తూ గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వీధి కాలువల్లో తిష్టవేసిన పందులు గుంపులను చూసి అటుగా వెళ్లాలంటే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. అంతేకాక పెంపకందారులు తమ పందులను విచ్చలవిడిగా గ్రామాలపైకి వదిలేయడంతో అవి పంటపొలాల్లోకి చొరబడి పంటలను నాశనం చేస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికే అనేకసార్లు పంచాయితీ అధికారులకు మొరపెట్టుకున్నా ఏ ఒక్కరూ స్పందించడం లేదని బాధిత రైతులతోపాటు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల పందులు వలన మనుష్యులకు సైతం ప్రాణాపాయ ముప్పు ఉందని జీవీఎంసీ, పంచాయతీ అధికారులకు అనేకసార్లు విన్నవించామని, అయితే కనీస స్పందన లేదని అంటున్నారు. వీధుల్లో పిల్లలు రావాలంటే బయపడే పరిస్థితి ఉందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి, పందుల నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# కొత్త రేషన్ కార్డు పొందేందుకు దరఖాస్తు చేసుకోండి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** కొత్త రేషన్ కార్డును పొందేందుకు ఇంతవరకు కార్డులు లేని వారు ప్రస్తుతం దరఖాస్తు చేసుకోవచ్చని తహసిల్దార్ హమీద్ తెలిపారు. కొత్త రేషన్ కార్డు పొందేందుకు ఆ వ్యక్తి కచ్చితంగా స్థానికుడే ఉండాలి హౌస్ హెూల్డ్ మ్యాపింగ్‌లో తప్పనిసరిగా నమోదై ఉండాలి. ఏ సచివాలయం పరిధికి చెందినవారు ఆ సచివాలయంలోనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంతవరకు కార్డు లేకుండా ఎటు అమ్మగారి అటు అత్తగారి కార్డుల్లో చేరకుండా ఉన్నవారు కొత్త కార్డులు పొందేందుకు అర్హులన్నారు. అదేవిధంగా చిన్నపిల్లలను కలిపేందుకు వారి యొక్క పుట్టిన తేదీ ధ్రువ పత్రం అలాగే వివాహమైన వధువును కార్డులో కలిపేందుకు వారి యొక్క వివాహ ఫోటో లేదా ఆధార్ కార్డులో భర్త పేరు ఉన్న దానిని పరిగణలోకి తీసుకుంటారన్నారు. ఆధార కార్డు ఆ గ్రామానికి చెందినదై ఉండాలని తెలిపారు. తప్పుగా ఉన్న ఆధార్ను వదిలేసి కొత్త ఆధార్తో ముందుగా ప్రాధికారి సర్వేలో కలిపిన తర్వాత మాత్రమే సీలింగ్ చేయగలరని తెలిపారు. అదేవిధంగా ఆధార్లో చిరునామా తప్పుగా ఉన్నట్లయితే ఆ పరిధిలోనీ సచివాలయంలో మార్పు చేసుకోవచ్చున్నారు. అలాగే కుటుంబ పెద్ద వేలిముద్రతో మాత్రమే ఆ విధంగా చేయవచ్చున్నారు. బియ్యం కార్డు వద్దనుకున్నవారు ఆ సచివాలయంలో సరెండర్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కావున మరిన్ని పూర్తి వివరాలకు సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ ను కలిసి పొంద వచ్చున్నారు. కావున అర్హత కలిగిన వ్యక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు.

# తిరుమలరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రసన్న



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం, కొరుటూరు గ్రామానికి చెందిన వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు వెలుగు తిరుమలరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కోరుటూరు లోని వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యు లను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలి యజేసిన అనంతరం అదే గ్రామంలోని కోరు టూరు పాలెం చెందిన వైసీపీ 9వ వార్డు సభ్యులు పామంజి నరసింహం కుమారుడు గౌతమ్ నేలటూరులో సముద్రంలో ఈతకు వెళ్లి మునిగి చనిపోవడంతో వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో జొన్నవాడ దేవస్థానం చైర్మన్, ఇందుకూరుపేట మండల పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర ఏపీ ఎల్‌డి ఏచైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు షేక్ షబ్బీర్, గ్రామ సర్పంచ్ పామంజి శ్రీనివాసులు, మైపాడు సర్పంచ్ సంఘం వెంకయ్య, ఎంపీటీసీ స్వర్ణ శ్రీనివాసులురెడ్డి, మండల కమిటీ కార్యదర్శి తులసీరామ్, మండల కమిటీ కార్యదర్శి పరంధామి రెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని బండగానిపల్లి పంచాయితీలోని క్రిష్ణారెడ్డిపల్లి శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో సీతారాముల ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు సోమవారం స్వామివార్ల కళ్యాన మహోత్సవాన్ని కమనీయం, రమణీయంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వార్లను ముస్తాబు చేసి చలువ పందిరి వద్దకు తీసకుపచ్చి వేదపండితులు శాస్త్రోక్తంగా కళ్యాణ తంతును కమనీయం, రమణీయంగా నిర్వహించారు. అనంతరం వసంతోత్సవం నిర్వహించి గ్రామోత్సవంగా ఉత్సవమూర్తులను పారువేటకు తరలించి ఉత్సవాలు ముగించారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పలు ఆలయాల్లో సోమవారం వైశాఖ పౌర్ణమి తిథి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయగిరి పట్టణంలోని శివాలయం, రామాలయం, మండలంలోని గుడినరవ శివాలయం, గండిపాళెం పరమేశ్వర, దత్తాత్రేయ, అభయాంజనేయ స్వామి, గంగమ్మతల్లి, ఆలయాల్లో ఉదయాన్నే భక్తులు చేరుకుని పంచా మృతాలతో అభి షేకాలు నిర్వహించారు. అర్చకులు స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన మిచ్చారు. గోత్రనామాలతో అర్చనలు చేయించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు**

# నాగరాజు జన్మదిన వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా ఉపాధ్యక్షులు, నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ నాగరాజు పట్టపల్లి జన్మదిన వేడుకలు నెల్లూరు ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సమక్షంలో జరిగిన వేడుకల్లో కేక్ కట్ చేశారు. పత్రికా రంగంలో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇన్చార్జి దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నూకరాజు, మదన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలో పగలే వెన్నెలాయే..



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని సైదాపురం పంచాయతీ పరిధిలోని గవర్నమెంట్ హాస్పిటల్ క్రాస్ రోడ్డులో పట్టపగలే పంచాయతీ వీధి స్తంభాలకు దీపాలు వెలుగుతున్న దృశ్యం. సైదాపురం గ్రామ పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణ లోపంతో, వీధి దీపాలు రాత్రింబవళ్ళు వెలుగుతూనే ఉన్నాయి. దీని వల్ల విద్యుత్ వృధాగా ఖర్చు అవుతుందని గ్రామ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి కారణం గ్రామ పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణ లోపమా.. లేక విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. దీనికి కారణమా అన్న ఆలోచన కలగక మానదు. వీధి దీపాలను సమయానికి తగ్గట్టుగా ఆన్/ఆఫ్ చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణను మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

## మండలానికి చేరిన పాఠ్యపుస్తకాలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పునః ప్రారంభానికి ముందుగా ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు మండలానికి చేరాయి. మండలానికి అవసరమైన 15వేల 93 రావలసి ఉండగా 13,844 పుస్తకాలు వచ్చాయి. మిగిలిన 1249 పుస్తకాలు త్వరలో వస్తాయని ఎంఈఓ మధుసూదన్ రెడ్డి తెలిపారు. అవి ఒకటవ తరగతి సంబంధించి 576, రెండవ తరగతికి 576, మూడవ తరగతికి 1048, నాలుగవ తరగతి 1004, ఐదవ తరగతి 1056, ఇవి ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు అలాగే ఉన్నత పాఠశాలకు సంబంధించి ఆరవ తరగతికి 1590, ఏడవ తరగతి 1292, 8వ తరగతి 1376, 9వ తరగతి 1432, 10వ తరగతి 3894 సెట్లు వచ్చాయని తెలిపారు. వాటిని ప్రారంభంలోనే విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు.

# కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులందరికీ కొత్త రేషన్ కార్డులను స్థానిక వార్డు సచివాలయాల ద్వారా మంజూరు చేస్తున్నామని, రేషన్‌కార్డులో మార్పులు, చేర్పులు ఉన్నవారు సంబంధిత సచివాలయాల్లో సంప్రదించాలని కమిషనర్ వైఓ నందన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వైఓ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూతనంగా వివాహమైన వారు రేషన్ కార్డుల దరఖాస్తు కోసం వివాహ ధ్రువీకరణ పత్రాన్ని కూడా సమర్పించాలని,పూర్తి వివరాలకోసం సంబంధిత సచివాలయ కార్యదర్శులను సంప్రదించాలని సూచించారు. పీఎంఈవై 2 పథకం ద్వారా నూతనంగా లబ్ధిదారులకు టిడ్కో గృహాలను మంజూరు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా నివేశన స్థలాల కోసం వార్డు సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని, వారి అర్హతను బట్టి ఇంటి స్థలాలను మంజూరు చేస్తామని కమిషనర్ తెలిపారు.నగర వ్యాప్తంగా మైనర్, మేజర్ డ్రైను కాలువలలో సిల్ట్ తొలగింపు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టామని, డ్రైను కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన మెట్లు, ర్యాంపులను తప్పనిసరిగా తొలగిస్తామని కమిషనర్ తెలిపారు.భూగర్భ డ్రైన్ పనులు పూర్తయిన అన్ని ప్రాంతాలలో తప్పనిసరిగా అన్ని గృహాలను అనుసంధానం చేస్తూ కనెక్షన్లను కేవలం ఒక్క రూపాయికే అందిస్తున్నామని, ప్రతి గృహానికి భూగర్భ డ్రైను కనెక్షన్ తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇంజనీరింగ్-8, హౌసింగ్-21, టౌన్ ప్లానింగ్-10, అడ్మినిస్ట్రేషన్-1, మొత్తం 40 విజ్ఞప్తులను అందుకున్నామని, నిర్దేశించిన గడువు లోపు పరిష్కరించేందుకు సంబంధిత విభాగం చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, సెక్రటరీ శ్రీలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు పాల్గొన్నారు.

# గౌడ విద్యార్థుల పురస్కారాలకు జూన్ 15లోగా దరఖాస్తు చేసుకోండి

## గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తోట ప్రభాకర్ గౌడ్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ 450 మార్కులు వచ్చిన గౌడ విద్యార్థులకు ఈ ఏడాది కూడా ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్లు నెల్లూరు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామిక సంఘం గౌడ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు తోట ప్రభాకర్ గౌడ్ కార్యనిర్వాహన అధ్యక్షులు కోసూరు రాజశేఖర్ గౌడ్‌లు తెలియజేశారు. నెల్లూరు నగరంలోని సుజాతమ్మ కాలనీలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గౌడ విద్యార్థులకు 5వేల రూపాయల నగదు పురస్కారంతో పాటు విద్యాసామగ్రిని అందజేస్తున్నామన్నారు. జూన్ 15వ లాగ తమ దరఖాస్తులు పంపాలని విజ్ఞప్తి చేశారు. గౌడ సంఘం నేత ముత్యం గౌడ్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా దివంగత కోసూరు గోవిందయ్య గౌడ విద్యార్థులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ప్రతిభా పురస్కారాలను క్రమం తప్పకుండా అందించేవారన్నారు. నేడు ఆయన లేకపోయినా ఆయన కుమారుడు కోసూరు రాజశేఖర్ గౌడ్ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని లక్ష్యంతో ప్రతిభా పురస్కారాలను కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పాల రామకృష్ణ గౌడ్, తాతారమణయ్య గౌడ్, ఆలపాక శ్రీనువాసులు గౌడ్, మోర్ల వెంకటేశ్వర్ల రెడ్. ఆలపాక రవి గౌడ్, తాతా సుబ్బారావు, నిమ్మల సుబ్బయ్య గౌడ్, ఉప్పాల యల్లయ్య గౌడ్, కోసూరు గోవింద్ గౌడ్, తాళ్ళ రాజా గౌడ్, పాకనాటి సుబ్బరాయుడు, దాసరి హాజరత్ గౌడ్, రావుల రంగయ్య గౌడ్, దాసరి వెంక టేశ్వర్లు గౌడ్, ఉప్పల శంకరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'అన్నదాత సుఖీభవ' పథకానికి మార్గదర్శకాలు : ఎంఏఓ

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** 2025-26 సంవత్సరానికిగాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి 'అన్నదాత సుఖీభవ' పథకానికి మార్గదర్శకాలు విడుదలైనట్లు తోటపల్లి గూడూరు మండల వ్యవసాయాధికారిణి శిరీషా రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంవత్సరానికి ఒక రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 14వేలు, కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 6వేలు చొప్పున మొత్తం రూ. 20వేలు రూపాయలు సాగు ఖర్చుల కొరకు రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో దీనికి సంబంధించిన డేటా వెరిఫికేషన్ ఈనెల 20వ తేదీ వరకు జరుగుతుందని ఆన్‌లైన్‌లో 20వ తేదీ వరకు అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో రైతు సేవా కేంద్రం సహాయకులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక సంస్థకు సంబంధించిన భూములకు రాజ్యాంగ పదవులలో ఉన్నవారికి ఉద్యోగస్తులకు రిటైర్మెంట్ అయ్యి 10000 పైన పెన్షన్ తీసుకుంటున్న వారికి ఆదాయపు పన్ను చెల్లించు వారికి డాక్టర్లు ఇంజనీర్లు న్యాయవాదులు చార్టెడ్ అకౌంటెంట్ ఆర్కిటెక్స్ నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ హౌస్ సైట్స్‌గా కన్వర్ట్ అయిన ఒకవేళ రెవిన్యూ రికార్డ్స్‌లో అప్డేట్ అయినా కాకపోయినా ఈ అన్నదాత సుఖీభవ పథకానికి అనర్హులని అని ఎంఏఓ తెలిపారు. వ్యవసాయ ఉద్యాన, సెరికల్చర్లో సాగుభూమి ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులవుతారు. ఈ డేటా వెరిఫికేషన్ గ్రామస్థాయిలో వ్యవసాయ, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ వెరిఫికేషన్ తర్వాత డేటా రీవాల్యుయేషన్ అవుతుంది ఫైనల్ లిస్టు మరలా గ్రామస్థాయి రైతుసేవ కేంద్ర సహాయకులకు వస్తుంది వారు ఫేషియల్ ఈ కేవైసీ ద్వారా ఆయా రైతులను మరలా నమోదు చేసినట్లయితే వారు చివరకు అన్నదాత సుఖీభవ



పథకానికి అర్హులవుతారు అని తెలిపారు కావున ప్రతి రైతు తమ ఆధార్, భూమి వివరాలతో మండల పరిధిలోని రైతు సేవా కేంద్ర సహాయకులను కలిసి తమ వివరాలను పరిశీలించుకోవాలని తెలియజేశారు.

# మా ఆవేదనను అర్థం చేసుకోండి సారు..

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం కాటేపల్లి ఎస్సీ కాలనీ వాసులు తమ ఆవేదనను అర్థం చేసుకోవాలంటూ తహసిల్దార్ హమీద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కాలనీ గ్రామానికి కొంచెం దూరంలో ఉందని ఆ గ్రామానికి వచ్చే రహదారి సౌకర్యవంతంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. అంతేకాకుండా గ్రామంలోని నివాసులు మా కాలనీకి వచ్చేరహదారికి ఇరువైపులా చనిపోయిన వారిని తీసుకుని వచ్చి అక్కడే పూడ్చి వేయడం జరుగుతుందన్నారు. దాంతో నిత్యం కాలనీ నుండి గ్రామంలోకి వచ్చే ప్రయాణికులు మాత్రమే కాకుండా పాఠశాలకు వెళ్లే చిన్నారులు ఆ మార్గం గుండా నే రావలసి ఉంది ఆ సమయంలో అమాయకులైన చిన్నారులు ఆ దృశ్యాలను చూసి భయాన్ని పొందుతున్నారన్నారు. అంతేకాకుండా కాలనీలోని వ్యక్తులు పని కోసం బయటకు వెళ్లి ఎప్పుడు రాత్రి సమయంలో ఇంటికి రావాల్సి ఉంటుంది. ఆ సమయంలో ఆ ప్రాంతానికి చేరుకున్నప్పుడు మనసులో అదే ఆలోచన కలిగి భయంగా ఉంటుందని వారు తెలిపారు కావున ఆ ప్రాంతాన్ని పరిశీలించి తగిన విధంగా సమస్యను పరిష్కరించవలసిన దిగా వినతిపత్రంలో కోరారు.

# లలిత కళల్లో ముఖ్యమైనది నృత్యం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మన సంప్రదాయంలో ఉన్న 64 కళలలో లలిత కళలు ప్రసిద్ధి చెందాయి. అవి సంగీతం సాహిత్యం చిత్రలేఖనం శిల్పం నృత్యం అనే ఐదు పేరుపొందినవి వాటిలో నృత్యం చాలా గొప్పదిగా చెప్పుకోవచ్చునీ గ్రంథాలయ అధికారి జ్యోతి కొండయ్య తెలిపారు. గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా 12వ రోజు నృత్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నృత్యం అనేది ఒక కళారూపమని ఇది తరచుగా సంగీత విలువలు కలిగిన శరీర కదలికల క్రమాలను కలిగి ఉంటుందన్నారు. నృత్యం సాధారణంగా సంగీత సహకారంతో ప్రదర్శింపబడుతుందని తెలిపారు. కొన్నిసార్లు నర్తకి ఏకకాలంలో సంగీత వాయిద్యాన్ని ఉపయోగిస్తుందన్నారు నృత్యం కేవలం ప్రదర్శనకే పరిమితం కాకుండా నృత్యాన్ని వ్యాయామం యొక్క రూపంగా, అప్పుడప్పుడు ఇతర క్రీడలు, కార్యకలాపాలకు శిక్షణగా ఉపయోగిస్తారన్నారు. నృత్యం అనేది వ్యాయామం లేదా స్వీయ వ్యక్తీకరణ రూపంలో ఒంటరిగా కూడా పాల్గొనవచ్చని నృత్యం అనేది సాధారణ మానవ ప్రవర్తన, దీనికి నిర్దిష్ట రూపకల్పన అవసరం లేదని తెలిపారు. చివరగా గ్రంథాలయం ఆవరణలో చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అలరించింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉన్నారు.

## టీడీపీ నేత ఉప్పల శివకుమార్

# ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** విడవలూరు మండలంలోని అన్నారెడ్డిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఉప్పల శివకుమార్, టీడీపీ నాయకులతో కలిసి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని వారి నెల్లూరు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఇటీవల పార్టీలో చేరిన ఉప్పల శివకుమార్, ఇతర నాయకులను అభినందించారు. వారిని పార్టీ కార్యాచరణ, సమాజ సేవా కార్యక్రమాలపై మరింత చొరవ చూపాలని ప్రోత్సహించారు. టీడీపీ బలోపేతానికి నాయకులు కీలకంగా ఉండే విషయాన్ని గుర్తు చేశారు.

# మార్గదర్శకుడుగా గార్లపాటిని ఎంపికచేసిన సీఎం

## సామాజికసేవారత్నకు మరో సేవాకార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో అనేక సామాజికసేవా కార్యక్రమాలను 2005 నుండి కోట్లాదిరూపాయల స్వంత నిధులతో నిర్వహిస్తూ సామాజికరత్నగా పేరుగాంచిన ఆత్మకూరు మాజీ ఉపమండలాధ్యక్షుడు, కరటంపాడుకు చెందిన మాజీ ఎంపిటిసి మెంబర్, మాజీ సర్పంచ్, గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్, తెలుగుదేశం మండల నాయకుడు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడును ప్రభుత్వం నూతనంగా రూపొందించిన మార్గదర్శకులు, బంగారుకుటుంబం కార్యక్రమంలో మార్గదర్శకులుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంపికచేశారు. ఇటీవల చంద్రబాబునాయుడు ఆత్మకూరుకు విచ్చేసిన సందర్భంగా వేణుగోపాల్ నాయుడును మార్గదర్శకులుగా ఎంపికచేసి ప్రకటించి మరో సేవా కార్యక్రమ బాధ్యతను ఆయనకు అప్పగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతనంగా ప్రవేశపెట్టిన కార్యక్రమంలో భాగంగా ఆయన పిలుపుమేరకు వేణుగోపాల్ నాయుడు మార్గదర్శకులుగా సమ్మతించారు. ఈపథకం ప్రకారం మార్గదర్శకులుగా స్థితిమంతులు, పారిశ్రామికవేత్తలు తదితరులను ఎంపికచేసి పేదలుగా, నిరుపేదలుగా ఉన్నవారిని బంగారు కుటుంబాలుగా ఎంపికచేసి వారికి అప్పగించడం, వారు ఆయా కుటుంబాల పేదరికాన్ని పారద్రోలేలా వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి పిల్లలు బడికిపంపే ఏర్పాట్లు, అందుకుతగిన వనరులు సమకూర్చడం, ప్రభుత్వ సంక్షేమకార్యక్రమాలను వారికి వర్తింపజేయడం తదితర కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. ఇప్పటికే గార్లపాటి వేణుగోపాల్ నాయుడు వివిద హోదాల్లో ప్రజలకు సేవలందించడంతోపాటు తమ సోదరుడు, ల్యాంకో గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్, గార్లపాటి ఫౌండేషన్ చైర్మెన్ గార్లపాటి భాస్కర నాయుడు, మరో సోదరుడు, ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి సుబ్బారావులు కలిసి స్వగ్రామంలో ఉంటున్న వేణుగోపాల్‌నాయుడు చొరవతో కోటాది రూపాయల స్వంత నిధులు వెచ్చించి సమాజంలో అనేక వర్గాలకు సేవలు, విద్యార్థులకు సేవలు, పలు మౌళికవసతులు, పలుగ్రామాల్లో వాటర్‌ప్లాంట్లు ఏర్పాటుచేసి ఉచిత త్రాగునీరు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తమ స్వగ్రామమైన కరటంపాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు దాదాపు 3కోట్ల రూపాయలను నాటినుండి వెచ్చించి భవనాలు, సరస్వతి విగ్రహం, మండపం, స్టేజి, ప్రహరీగోడ తదితర మౌళికవసతులు కల్పించారు. 2005 నుండి ఈ పాఠశాలలో చదివే వందలాదిమంది విద్యార్థులకు యూనిఫారం దుస్తులు, నోటుపుస్తకాలను సమకూరుస్తున్నారు. దాంతోపాటు ఈ పాఠశాలలో టెన్త్‌లో అధికమార్కులు సాధించిన వారు కార్పోరేట్ కాలేజిల్లో చదువుకునేందుకు ఒక్కొక్కరికి రెండేళ్లకు ఒక లక్షరూపాయలవంతున స్కాలర్‌షిప్‌లను ఇప్పటివరకు 80మందికి సమకూర్చగా ఈ ఏడాది మరోముగ్గురికి త్వరలో అందజేయనున్నారు. ఆగ్రామంలో పారిశుధ్య కార్యక్రమానికి ఐదులక్షల రూపాయలతో ఒక ట్రాక్టర్‌ను సమకూర్చారు. లక్షలాది రూపాయల వ్యయంతో హిందూ, ముస్లిం శ్మశానాలకు మరమ్మత్తులు చేయించారు. గ్రామంలోని ఉర్దూ పాఠశాల, పంచాయతీ భవనాలకు లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రహరీలు నిర్మించారు. 11గ్రామాలకు ఒక మొబైల్ వైద్య వాహనం, సిబ్బందిని, మందులు ఏర్పాటుచేసి వేద్యసేవలందించారు. ఐదారు గ్రామాల్లో వాటర్‌ప్లాంట్లు ఏర్పాటుచేసి ప్రజలకు ఉచితంగా త్రాగునీరందిస్తున్నారు. వేలాదిమంది వికలాంగులను ఎంపికచేసి వారికి కృత్రిమ అవయవాలు, ట్రైసైకిళ్ళు, వీల్‌చైర్స్, చేతి కర్రలు, వినికిడి యంత్రాలను సమకూర్చారు. గ్రాంలో యానాదులు ఇళ్ళు నిర్మించుకోలేని పరిస్థితి కాగా 50కుటుంబాలవారికి 20వేల రూపాయలవంతున ఆర్థికసాయమందించారు. ఇలాంటి సేవలందిస్తున్న గార్లపాటిని ఆత్మకూరు ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు గుర్తించి నూతన సరికొత్త కార్యక్రమంలో మార్గదర్శకులుగా ఎంపికచేశారు. ఆయన ఇప్పటికే సమాజానికి అందిస్తున్న సేవలతోపాటు గుర్తించిన బంగారు కుటుంబాలను పేదరికంనుండి జీవస్థితిని మార్చేందుకు ఆయన కంకణదారులు కానున్నారు. ఆయన మార్గదర్శకులుగా ఎంపికకావడంతో పలువురు పేదలు ఆయన సారధ్యంలో ఆయన చేయూతతో దారిద్రరేఖకు దిగువనుండి ఎగువకు రాగలమని, తమ బిడ్డలు తప్పకుండా విద్యాభ్యాసం గావించి వృద్ధి చెందగలరని భావిస్తూ కొండంత ఆశలు పెంచుకుంటున్నారు. వారి ఆకాంక్ష తప్పక నెరవేరగలదని సర్వత్రా భావిస్తున్నారు.

# గృహాలకు భూగర్భ డ్రైను కనెక్షన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ ఆలోచనల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న భూగర్భ డ్రైను వ్యవస్థను ప్రోత్సహించేందుకు కేవలం ఒక్క రూపాయికే గృహాలకు కనెక్షన్ అందించే అవకాశాన్ని గృహస్తులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో విలేకరుల సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేసి కమిషనర్ మాట్లాడారు. సాధారణంగా భూగర్భ డ్రైనేజీ కనెక్షన్‌ను పొందేందుకు ఒక గృహానికి సుమారుగా పది వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని అల్లీపురం మురుగునీటి శుద్ధి కేంద్రం ద్వారా 3 నుంచి 9 డివిజన్ల వరకు ఉన్న 5 వేల గృహాలను, జనార్ధన్‌రెడ్డి కాలనీలోని మురుగునీటి శుద్ధి కేంద్రం ద్వారా, 53, 54 డివిజన్లలోని 2వేల గృహాలను భూగర్భ డ్రైను వ్యవస్థకు అనుసంధానించనున్నామని తెలిపారు. ప్రస్తుతం నవాబుపేట ప్రాంతంలో భూగర్భ డ్రైను నెట్వర్క్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చామని, ట్రయల్ రన్ జరిపి స్థానిక గృహాలు అన్నిటిని అనుసంధానించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని కమిషనర్ తెలిపారు. గృహంలోని సెప్టిక్ ట్యాంక్ నుంచి ఇన్స్పెక్షన్ చాంబర్ వరకు జరిపే కటింగ్, పైప్‌లైన్ ఇతర ఖర్చులను మాత్రమే గృహ యజమాని భరించాలని కమిషనర్ సూచించారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పూర్తయిన ప్రాంతాలలోని గృహాల యజమానులు కనెక్షన్లను తీసుకుని నెల్లూరు నగరాన్ని దోమల రహిత సుందరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు భాగస్వాములు కావాలని కమిషనర్ ఆకాంక్షించారు.

### ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ఆలోచనల మేరకు నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయం, వెంకటేశ్వరపురం, జనార్దన్ రెడ్డి కాలనీ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్లను స్థానిక ప్రజలంతా సద్వినియోగం చేసుకొని కేవలం రెండు రూపాయలకే 20 లీటర్ల తాగునీటిని పొందాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. స్కానింగ్ కార్డు ద్వారా సులభమైన విధానంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ల ద్వారా సురక్షిత తాగునీటిని పొందే అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆకాంక్షించారు.



## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న ఎమ్మెల్యే

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో నేడు కుట్టు మిషన్ల శిక్షణ తరగతి కేంద్రంను ప్రారంభించేందుకు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ విచ్చేయుచున్న సందర్భంగా పాత గవర్నమెంట్ హాస్పిటల్ భవనంలో బహిరంగ సభ తదుపరి ప్రాథమిక పాఠశాలలో కుట్టు మిషన్ల శిక్షణ తరగతి కేంద్రం ప్రారంభోత్సవం ఉన్నందున సుబ్రహ్మణ్యం నాయుడు, దిలీప్ నాయుడు, వరుగొండ సురేంద్ర, ఏపీఓ సురేంద్ర బాబు, ఏపీఎం చంద్రశేఖర్, పంచాయతీ సెక్రటరీ ఇంద్రాణి తదితరులు కలిసి పాత హాస్పిటల్, ప్రాథమిక పాఠశాలను పరిశీలించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీవో పురుషోత్తమ్ శివకుమార్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## డీసీసీబీ చైర్మన్‌ను సన్మానించిన బీజేపీ నేతలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కేంద్రసహకారబ్యాంక్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన మెట్టుకూరు ధనుంజయరెడ్డిని సోమవారం ఆయన స్వగృహంలో ఆత్మకూరు బీజేపీ నేతలు కలిసి ఘనంగా సన్మానించి అభినందించారు. బీజేపీ సీనియర్ నాయకుడు, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆధ్వర్యంలో ధనుంజయరెడ్డిని శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. గతంలో కూడా డీసీసీబీ చైర్మన్‌గా వ్యవహరించిన ధనుంజయరెడ్డి ఆ అనుభవంతో రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో బ్యాంకును గతంలోలాగే అవినీతిరహితంగా, బలోపేతం చేయగలరని, రైతులకు మరింతగా మెరుగైన, నాణ్యమైన సేవలందించగలరని సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. రైతులకు విరివిగా రుణాలివ్వడంతోపాటు బ్యాంకును మరింతగా లాభాలబాటలో నిలుపగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు సున్నా సంతోష్‌కుమార్, ఉపాధ్యాయుడు ఇందూరు వెంకటేశ్వర్లురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాలేపాటి, గన్నిలను అభినందించిన కిలారి





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర సహకార, గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (ఏపీసీఏబీ) చైర్మెన్‌గా నియమితులైన గన్ని వీరాంజనేయులును, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ (ఆగ్రోస్) కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన మాలేపాటి సుబ్బానాయుడును సోమవారం ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు అభినందించారు. తనకు అత్యంత సన్నిహితులైన వీరాంజనేయులు, సుబ్బానాయుడులు రాష్ట్ర కార్పోరేషన్ చైర్మెన్‌లుగా ఎంపికకావడం అత్యంత సంతోషదాయకమని, వారి సారధ్యంలో ఆప్కాబ్, ఆగ్రోస్‌లు బలోపేతం కాగలవని, రైతులకు మరింత నాణ్యమైన సేవలందగలవని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వారి సారధ్యంలో ఈ రెండు సంస్థలు ఆదర్శంగా నిలవగలవని పేర్కొన్నారు. మాలేపాటి, గన్ని లను సుబ్రహ్మణ్యం నాయుడు శాలువాలు, పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

### టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

## మాలేపాటికి కార్పొరేషన్ చైర్మన్ పదవి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడుకు ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా పదవిని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినారు. విషయం తెలుసుకున్న మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీందర్ నాయుడు సోమవారం దగర గ్రామంలోని వారి స్వగృహం నందు దగదర్తి మండలంలోని చుట్టుపక్కల పంచాయతీల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడుకి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పదవి పార్టీ ప్రకటించడంతో వారు సంతోషము తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం పేదలకు మంజూరు చేస్తున్న రేషన్ కార్డులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని మాలేపాటి రవీందర్‌నాయుడు ప్రజలు ప్రజలను ఉద్దేశించి కార్యకర్తలు ఉద్దేశించి తెలిపారు. అనంతరం వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులకు విందును ఏర్పాటు చేశారు.

# పూడికతీత పనులను క్రమం తప్పకుండా చేపట్టండి

**కమిషనర్ వైఓ నందన్**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలో డ్రైను కాలువల పూడిక తీత పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని, సిల్ట్‌ను రోడ్లపై ఉంచకుండా ప్రణాళిక బద్ధంగా తొలగించి చేయాలని కమిషనర్ వైఓ నందన్ పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 17వ డివిజన్ ఆకుతోట, బాబా నగర్ తదితర ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ల సూచనల మేరకు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా డ్రైను కాలువల పూడికతీత పనులతో పాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించేందుకు నగరం మొత్తం చిన్న, పెద్ద డ్రైను కాలువల్లో డీసిల్టేషన్ పని మొదలుపెట్టామని తెలిపారు. అన్ని డివిజన్లలో గ్యాంగ్ వర్క్ చేపట్టి డ్రైను కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన ఆక్రమణలు, ర్యాంపులు, మెట్లను తొలగించి వంద శాతం సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గత కొన్నేళ్ల నుంచి డ్రైను కాలువల అడుగు భాగంలో పేరుకుపోయిన సిల్ట్‌ను మిషన్ల సహాయంతో తొలగించడంతో దోమల ఎదుగుదలకు అవకాశం లేకుండా పోతుందని, దోమల శాశ్వత నిర్మూలనకు పూడికతీత పనులు ఉపయుక్తమవుతాయని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా డ్రైను కాలువలను ఆక్రమిస్తూ సమీప గృహాల వారు ఏలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టరాదని, డ్రైను కాలువల పూడికతీత పనులకు అడ్డంకిగా ఉంటే ఇంటికి సంబంధించిన మెట్లు, ర్యాంపులు, తదితర నిర్మాణాలను తప్పనిసరిగా తొలగించేస్తామని కమిషనర్ తెలియజేశారు. రోడ్లపై నిరుపయోగంగా ఉన్న వాహనాలు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు తదితర వాటిని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే గృహ వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను వేస్తే జరిమానాలతో పాటు అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను చేపట్టాలని, తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించేలా సిబ్బందిని పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. నూతన భవనాలకు సంబంధించిన అసెస్మెంట్ ను పరిశీలించి, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది ద్వారా కొలతలు వేయించి పన్ను డిమాండ్ నోటీసులను తనిఖీ చేశారు. నూతన భవన నిర్మాణాల వద్ద బిల్డింగ్ ప్లాన్, అనుమతులను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీర జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి నివాళి

**జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ**



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కళ్లి తండాకు చెందిన మురళీ నాయక్ పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో వీర మరణం పొందిన మురళీ నాయక్ చిత్రపటానికి సోమవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. జమ్మూకశ్మీర్‌లోని లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న తెలుగు జవాన్ మురళీ నాయక్ అమరుడయ్యాడు అని అన్నారు. మురళీ నాయక్ స్వస్థలం సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలోని గడ్డం తాండ పంచాయతీ కళ్లితాండ గ్రామం అని, మురళీ నాయక్ రెండేళ్ల క్రితం ఉద్యోగంలో చేరాడని, 2022 నవంబర్ 8న అగ్నివీర్ రిక్రూట్‌మెంట్‌లో సెలక్ట్ అయ్యాక ఉద్యోగంలో చేరారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదని ఆమె అన్నారు. ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరుడైన ఈ వీరుడి తల్లితండ్రులు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ తెలియజేశారు. వీర మరణం పొందిన భారత జవాన్ మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ అధికారులు, కార్యాలయ సిబ్బంది రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈవో విద్య రమ, మోహన్ రావు, డిప్యూటీ సీఈవో, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇష్ట వాహనంపై.. ఇలవేల్పు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు సోమవారం పెంచల నృసింహ స్వామిని తన ఇష్ట వాహనం అయిన స్వర్ణ గరుడుడిపై కొలువుదీర్చి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం కోన తిరుమాడ విధుల్లో భక్త జనులకు నృసింహుని దర్శన భాగ్యం కల్పించారు. గోవిందో.. పెంచలో అంటూ స్వామివారి దివ్య స్వరూపాన్ని కనులారా చూసి భక్త కోటి పులకించి పోయింది. కోన బ్రహ్మోత్సవాల్లో ప్రాధాన్యం కలిగిన నృసింహ జయంతిని పురస్కరించుకుని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదివారం రాత్రి పెంచల స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. స్వర్ణగరుడపై కొలువుదీరిన శ్రీవారిని, ఆదిలక్ష్మి, ఆంజనేయస్వామి వార్లను దర్శించుకున్నారు. ఆయన వెంట ఆలయ ఈవో శ్రీనివాసులు రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పీర్ల సోమయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.





## గరుడ వాహనంపై..

# విహరించిన శ్రీ లక్ష్మీనరసింహుడు

● స్వామివారిని దర్శించి తరించిన భక్తజనులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో నీలగిరి పర్వతంపై కొలువై ఉన్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం బంగారు గరుడ వాహనంపై లక్ష్మీనరసింహస్వామి నల్లగొండ్ల గ్రామంలోని పురవీధుల గుండ గ్రామోత్సవం నిర్వహించారు. సోమవారం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉదయం పూజా కార్యక్రమాలు నిత్య హోమాలు, గరుడ గాయత్రి, నరసింహ గాయత్రి, లక్ష్మీ గాయత్రి హోమాలు, గరుడ ఉపవాసాలు, మొక్కలు చెల్లించుట, కొండి కాసులు చెల్లించుట, వేద పారాయణం నిత్య హోమములు నిర్వహించారు. సాయంత్రం ఆలయ దిగువ భాగంలో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారికి సహస్ర నామార్చన, స్వామివారి శంకు చక్ర గదా దారియై గజేంద్ర మోక్ష అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా నల్లగొండ్ల గ్రామంలోని దక్షిణపు వీధి వారు వ్యవహరించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు అల్పాహార విందు మధ్యాహ్నం భోజనం రాత్రికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మ్యూజికల్ నైట్ నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త ఎల్‌సి కొండారెడ్డి పర్యవేక్షించారు. స్వామివారి బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు పి.సత్యనారాయణ ఆచార్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు, తనూజ్ విష్ణువర్ధనాచార్యులు, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కృపకు పాత్రులయ్యారు.

## నెల్లూరు సెంట్రల్ జైలులో ఖైదీ హఠాన్మరణం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విజయవాడకు చెందిన రిమాండ్ ఖైదీ షేక్ అబ్దుల్లా (41) నెల్లూరు సెంట్రల్ జైలులో అనారోగ్యంతో హఠాన్మరణం చెందాడు. మే 12 ఉదయం స్పృహతప్పి పడిపోయిన అతడిని జైలు అధికారులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు మృతిగా ప్రకటించారు. 307, 498(ఏ) సెక్షన్ల కింద కేసులో 2024 ఏప్రిల్ 28న రిమాండ్‌కు వెళ్లిన అబ్దుల్లా మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జైలు సూపరింటెండెంట్ ఫిర్యాదు మేరకు వెంకటాచలం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఒంగోలు ఎంపీ మాగుంటను కలిసిన జూపల్లి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని సోమవారం వింజమూరు మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు కన్స్యూమర్ రైట్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు చేబ్రోలు వసంతరావు ఒంగోలులోని ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి అలాగే వింజమూరు పట్టణానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైశాఖ పౌర్ణమి సందర్భంగా లక్ష మల్లెల పూజా



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి పట్టణంలోని శ్రీకలుగోళ శాంభవి అమ్మవారి దేవస్థానం నందు సోమవారం వైశాఖ పౌర్ణమి సందర్భంగా లక్ష మల్లెల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూట ఎనిమిది మంది ముత్తైదువులు పూజా కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారు ఈ కాంతులతో అందమైన రూపాన్ని దిద్దుకోవడం జరిగింది. గుడి మొత్తం దీప కాంతులతో నిండడం విశేషం.